
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 33.0 । కనిష్ఠం : 21.0
ANDHRAJYOTHY
5
మహబూబ్‌నగర్
జిల్లా వార్తలు
శనివారం 24 ఫిబ్రవరి 2024



పేదల వైద్యానికి.. నిధుల కొరత

- ఆరోగ్యశ్రీ పథకం కింద ఉమ్మడి జిల్లాలో రూ.24.35 కోట్ల బిల్లుల పెండింగ్
- ప్రభుత్వ ఆస్పత్రులకు రావాల్సింది రూ.4.71 కోట్లు
- ప్రైవేటు ఆస్పత్రులకు రూ.19.64 కోట్లు..
- ఫండ్స్ రాక నిలిచిపోతున్న సేవలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలు



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రి

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) ఫిబ్రవరి 23: ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, అన్ని చికిత్సలు ఇందులో అందిస్తున్నామని, పరిమితిని ఏడాది పెంచుతున్నామని ప్రభుత్వం చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. నిరుపేదలకు వరంగా ఉన్న, కార్పొరేట్ వైద్యాన్ని అందించే ఈ పథకానికి నిధుల కొరత ఏర్పడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పథకం కింద ప్రభుత్వం రూ.24.35 కోట్లు బాకీ పడింది. దాంతో ఈ సేవలకు ఆటంకం కలుగుతోంది. కొన్ని ఆస్పత్రుల్లో సేవలను నిలిపేయగా, మరికొన్ని ఆస్పత్రుల్లో ప్యాకేజీకి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇదేంటని అడిగితే ప్రభుత్వం నుంచి డబ్బులు రావడం లేదని దబాయిస్తున్నారు. ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లిస్తేనే పథకం సేవలు అందే అవకాశం ఉంది.

పేరుకుపోయిన బకాయిలు..

ఆరోగ్యశ్రీ పథకం కింద ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రూ.4.71 కోట్లు పెండింగ్‌లో ఉండగా, ప్రైవేటు ఆస్పత్రుల పరిధిలో రూ.19.64 కోట్లు బకాయిలు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం పథకం నిధులు విడుదల చేయడం లేదు. దీంతో బకాయిలు కుప్పలా పేరుకుపోయాయి. ఈ ఆస్పత్రుల్లో పథకం కింద శస్త్రచికిత్సలు చేస్తున్నప్పటికీ, ప్రైవేటులో కొన్ని చోట్ల సేవలను నిలిపేశారు. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా మహబూబ్‌నగర్ జిల్లాకు రూ.21.43 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. ఇందులో ఒక్క ఎస్వీఎస్ ఆస్పత్రికే రూ.11 కోట్ల బకాయిలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రులు సుశ్రుత, నేహ, రవి చిల్డ్రన్, నవోదయ ఆస్పత్రులకు ఒక్కో దానికి రూ.రెండు కోట్లకుపైగా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, బాదేపల్లి కమ్యూనిటీ ఆస్పత్రులకు కలిపి రూ.2.35 కోట్లు ఇవ్వాల్సి ఉంది. రెండో స్థానంలో అత్యధికంగా నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రికి రూ.1.03 కోట్లు, వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి 1.59 కోట్లు బకాయిలు ఉన్నాయి.

ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ బిల్లుల బకాయిలు ఇలా(రూ.ల్లో)..

జిల్లా	ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెండింగ్	ప్రైవేటు ఆస్పతుల్లో పెండింగ్	మొత్తం
మహబూబ్‌నగర్	2.35 కోట్లు	19.08 కోట్లు	21.43 కోట్లు
జోగుళాంబ గద్వాల	20 లక్షలు	10 లక్షలు	30 లక్షలు
నారాయణపేట	కోటి	3 లక్షలు	1.03 కోట్లు
వనపర్తి	1.16 కోట్లు	43 లక్షలు	1.59 కోట్లు
నాగర్‌కర్నూల్	0	0	0
మొత్తం	4.71 కోట్లు	19.64 కోట్లు	24.35 కోట్లు

నాగర్‌కర్నూల్‌లో నిలిచిపోయిన సేవలు..

ఉమ్మడి జిల్లాలోని నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. కనీసం ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా ఈ సేవలు అందించడం లేదు. ప్రైవేటు ఆస్పత్రులు ఈ పథకం కొనసాగించడానికి ముందుకు రావడం లేదు. దీంతో ఆ జిల్లాకు సంబంధించిన కేసులన్నీ వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాలకు వస్తున్నాయి.

ఆరోగ్యశ్రీ పేరుతో దోపిడీ..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారు. కొన్ని ఆస్పత్రుల్లో మాత్రం ఆరోగ్యశ్రీ నిధులు రావడం లేదని, వచ్చినప్పుడు రీయింబర్స్‌మెంట్ చేస్తామని ఫీజు వసూలు చేస్తున్నారు. మరికొన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ అమలు చేస్తూ, అదనంగా ప్రతీ ఆపరేషన్‌కు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు మెడికల్ కళాశాల, ఆస్పత్రితో పాటు మరో మూడు ఆస్పత్రుల్లోనే ఈ పథకం అమలవుతోంది. మిగతా ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ పేరుతో ప్యాకేజీకి మించి అదనంగా డబ్బులు వసూలు చేస్తూ, రోగులను నిలువు దోపిడీ చేస్తున్నాయి.

పెండింగ్ బిల్లులు పరిశీలిస్తున్నారు..

కొత్త ప్రభుత్వం వచ్చినందున పెండింగ్ బిల్లులు పరిశీలిస్తున్నారు. అందులో ఏవైనా తప్పుడు బిల్లులు పెట్టారా?, తప్పుడు రిపోర్టులు ఉన్నాయా? అని నిశితంగా పరిశీలిస్తున్నారు. అన్ని పెండింగ్ బిల్లులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. నాగర్‌కర్నూల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయినట్లు నా దృష్టికి రాలేదు. పెండింగ్ బిల్లులు కూడా ఉన్నట్లు తెలుసు. అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకొని పథకం నిలిచిపోతే వెంటనే ప్రారంభిస్తాం. ఏదైనా ఆస్పత్రుల్లో అదనంగా ఫీజులు వసూలు చేసినా, రీయింబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసినా కఠిన చర్యలు ఉంటాయి. ఆ ఆస్పత్రిని బ్లాక్ లిస్టులో పెడతాం. జరిమానాలు కూడా విధిస్తాం.

- డాక్టర్ స్వప్న, ఆరోగ్యశ్రీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్



మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ విభాగం

బంగారం ధరలు పైపైకి..

- తులంపై గత ఏడాది కంటే రూ.6 వేలు పెరుగుదల
- కొనుగోలుకు జంకుతున్న సామాన్యులు



వనపర్తిలోని ఓ బంగారం దుకాణంలో కొనుగోలుదారులు

వనపర్తి రూరల్, ఫిబ్రవరి 23: బంగారం ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులు ఆ ధరలను చూసి జంకుతున్నారు. దాంతో ప్రధానమైన మంగళసూత్రం, చెవి దుద్దులు, ఉంగరం, గొలుసు వంటివి తప్ప మిగతా అలంకరణ కోసం ఉపయోగించే అదనపు ఆభరణాలు చేయించడానికి ఆసక్తి చూపడం లేదు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మార్కెట్లో బంగారం ధరలు శుక్రవారం 10 గ్రాములకు రూ.64,400, 12 గ్రాములకు రూ.75000 ఉన్నాయి. వెండి ధరలు 10 గ్రాములకు రూ.785, 12 గ్రాములకు రూ.915 ధర ఉంది. బులియన్ మార్కెట్‌ను అనుసరించి ఈ ధరలు నిర్ణయిస్తారు. ఏడాది కిందట 10 గ్రాముల బంగారం ధర రూ.58,550, 12 గ్రాములకు రూ.68,300 ధర ఉన్నది. ప్రస్తుతం రూ.6,000లకు పైగా ధర పెరిగింది. ధరల పెరుగుదలతో సామాన్యులు గతంలో మాదిరి నగలు చేయించడానికి ఆసక్తి చూపించడం లేదని స్వర్ణకారులు అంటున్నారు. సాధారణంగా ఒక మధ్య తరగతి కుటుంబం వధువు కోసం ఆభరణాలు చేయించడానికి కనీసం ఐదు తులాల బంగారం అవసరం అవుతుంది. ఐదు తులాలు ఇప్పుడు కొనాలంటే దాదాపు రూ.మూడు లక్షలు కావాల్సి ఉంది. దీనికి తోడు ఆభరణాలు చేయించడానికి ఛార్జీలు కూడా మరో రూ.20,000 నుంచి రూ.30,000 వరకు అదనంగా ఖర్చవుతోంది. ఈ నేపథ్యంలో గతం కంటే తక్కువ బంగారం కొంటున్నారని అంటున్నారు.

ఇలా అయితే కొనలేం..



బంగారం రేటు రోజు రోజుకు పెరుగుతుంటే కొనలేము. ఇట్లయితే మా లాంటి మధ్య తరగతి వారు పెళ్లిళ్లు చేయలేరు. పెళ్లి ఖర్చు ఎంత అవుతుందో బంగారం ఖర్చు అంత అవుతుంది.

- రాములు, మధ్య తరగతి కుటుంబ యజమాని

బంగారం పెట్టాలంటే ఇబ్బందిగా ఉంది



పెళ్లి చేయాలంటే మొదటగా బంగారంతోనే భయం అవు తుంది. రోజు రోజుకు బంగారు రేటు పెరగడం చూస్తుంటే భవిష్యత్తులో పిల్లల పెండ్లి ఎట్ల చేయాలోనని అనిపిస్తుంది. ఈ రేట్లకు డబ్బున్న వారైతే కొంటరు కానీ మాలాంటి పేదోళ్లు కొనలేరు.

- చంద్రయ్య, మధ్య తరగతి కుటుంబ యాజమాని

కొంచమే కొంటున్నరు..



గత సంవత్సరం కంటే ఈసారి బంగారం రేటు పెరిగింది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం, నగలు కొంటున్నారు. మధ్య తరగతి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. వాళ్లు కొంచమే కొంటున్నారు.

- శివారెడ్డి, బంగారు షాపు యజమాని, వనపర్తి

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 23: వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ రమాదేవి, మదనాపురం మార్కెట్ మాజీ చైర్మన్ బాలనారాయణ, కౌన్సిలర్ రాంమ్మోహన్‌రెడ్డి శుక్రవారం హైదారాబాద్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. పార్టీ కోసం పని చేస్తే అవకాశం వచ్చినప్పుడు ప్రజలకు సేవ చేసే భాగ్య కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బాలనారాయణ, రాంమోహన్‌రెడ్డి



విద్యుత్ దీపాల అలంకరణలో జములమ్మ ఆలయం

పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు

- శనివారం 108 కలశాలతో ఊరేగింపు
- జములమ్మ అమ్మవారికి కృష్ణా జలాలతో అభిషేకం

గద్వాల, ఫిబ్రవరి 23 : జములమ్మ ఆలయంలో పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ గోపురంతో పాటు పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. శనివారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ముందుగా 108 కలశాలతో కృష్ణానది నుంచి జలాన్ని తీసుకొని ఊరేగింపుగా ఆలయానికి తెచ్చి, అమ్మవారికి అభిషేకం చేస్తారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి దంపతులు అందించిన పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరిస్తారు. తర్వాత వారు ప్రత్యేక పూజలు చేస్తారని ఆలయ చైర్‌పర్సన్ కుర్వ గాయత్రి, ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి భక్తులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. దాదాపు వంద మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు రూరల్ ఎస్ఐ పర్వతాలు తెలిపారు.



అమ్మవారు

11ఏళ్లుగా ఇళికల్ గ్రామస్థుల పాదయాత్ర

అమ్మవారి దీక్ష చేపట్టిన కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లా ఇళికల్ గ్రామస్థులు 220 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి, శుక్రవారం జములమ్మ ఆలయానికి చేరుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి, ప్రత్యేక దర్శనం కల్పించారు. అశోక్ కాట్వా, శ్రీకాంత్ కాట్వా, చంద్రు కటారి, జయరాజ్ కాట్వాల ఆధ్వర్యంలో 11 ఏళ్ల క్రితం, 11 మందితో ప్రారంభమైన జములమ్మ పాదయాత్ర ప్రస్తుతం 105 మందికి చేరింది. వారిలో 30 మంది మహిళలు కూడా ఉన్నారు. వారంతా ఆరు రోజుల పాటు చెప్పులు లేకుండా, అమ్మవారిని స్మరిస్తూ, గ్రామం నుంచి జములమ్మ ఆలయానికి చేరుకున్నారు. పౌర్ణమిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దీక్షను విరమిస్తారు.



పాదయాత్రగా వచ్చిన ఇళికల్ గ్రామస్థులకు సూచనలు చేస్తున్న శ్రీకాంత్ కాట్వా

బీజేపీకీ వాత పెట్టాలి

- కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీనే
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కల్వకుర్తి, ఫిబ్రవరి 23: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టినట్లుగానే త్వరలో దేశంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి కూడా ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టబోతున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీయేనని ఆయన చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. జూపల్లి కృష్ణారావు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా తానే అభ్యర్థిగా భావించి విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఈ ప్రాంత అదృష్టమన్నారు. వచ్చే పదేళ్లు దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అంకురార్పణ జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఈ పథకాన్ని పట్టించుకోలేదని, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కోరిక మేరకు కేఎల్ఐ డీ-82ను పూర్తి చేసి రైతులకు సాగునీరం దిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పథకాన్ని పూర్తి చేస్తే కల్వకుర్తి నియోజకవర్గంలోని 90,000 ఎకరాలకు నీరందుతుందన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. సంక్షేమ పథకాలు కార్యకర్తల ద్వారానే అమలయ్యేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్నారెడ్డి, మాజీ ఎంపీ డాక్టర్ మందా జగన్నాథ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ చారకొండ వెంకటేశ్, గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనందకుమార్ పాల్గొన్నారు.

ఢిల్లీలో గెలిస్తే అమలు చేస్తారట

- ఆరు గ్యారెంటీలపై డీకే అరుణ

జడ్చర్ల/మిడ్జిల్/రాజాపూర్/బాలానగర్, ఫిబ్రవరి 23: ఢిల్లీలో గెలిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటున్నాడని, ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆరోపించారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శుక్రవారం జడ్చర్లకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు శాంత కుమార్, శ్రీవర్ధన్‌తో కలిసి ఆమె మాట్లాడారు. నరేంద్రమోదీని మరోసారి ప్రధానిని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సీతారాం ఝూవర్, ముచ్చర్ల కృష్ణయ్య, బాల త్రిపురసుందరి, ఎంబీ బాలకృష్ణ, సాహితిరెడ్డి, రాపోతుల శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

- మిడ్జిల్‌లో యాత్రను ఉద్దేశించి డీకే అరుణ మాట్లాడుతూ కొత్త మండలాలను ఏర్పాటు చేసి కళాశాలలు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. అంగన్‌వాడీలు, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వగా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఏపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యాత్ర ఇన్‌చార్జి శ్రీవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలత్రిపురసుందరి, నియోజకవర్గ ఇన్‌చార్జి చిత్తరంజన్‌దాస్, పార్టీ మండల అధ్యక్షుడు లాలు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో మాట్లాడుతున్న డీకే అరుణ

- రాజాపూర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హామీ ఇచ్చారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా మండల కేంద్రంలో ఆమె మాట్లాడారు. మండల నాయకులు, విద్యార్థులు వినతి ప్రతం ఇవ్వగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్, శ్రీవర్ధన్ రెడ్డి, చిత్తరంజన్‌దాస్, పద్మజారెడ్డి, బాలాత్రిపుర సుందరి, శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు రమకృష్ణ పాల్గొన్నారు.
- బాలానగర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో డీకే అరుణ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.15,6.15,9.15 | ప్రశాంత్ 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
తారకరామ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 2.00,6.00,9.00 | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 2.00,6.00,9.00 | స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటెదాన్ 11.15,6.15,9.00

ఏసియన్ సత్యం - అమీర్‌పేట 11.00,1.50,7.30,10.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.40pm
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.45,1.30,7.45,10.35
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.30,7.50
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.00,8.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.10,8.00
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00,10.40
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.00,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45,8.00,10.45
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.35,8.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.55,8.05
PVR గలేరియా - పంజాగుట్ట 1.25,8.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.30,8.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.25,10.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.30,10.55
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.15,8.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.30,7.50
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 1.00,10.10
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.40,10.00
సినిమాస్ - బాలానగర్ 1.40,10.50
సినిమాస్ - చందానగర్ 1.40,10.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.35,8.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.35,8.00
మూవీటైమ్ - అమీర్‌పేట 11.15,4.30,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 11.30,2.30,10.40
స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,7.15
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.45,4.55
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.30,5.10,10.45
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 5.05,10.40
Cinepolis సుధా - శాలిబండ 12.00,5.15,10.30
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.40,11.15
టివోలి - సికింద్రాబాద్ 4.50pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.55,7.25,10.20
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.50,7.40,10.40
రాధిక - కాప్రా 11.05,7.40,10.45
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.55,7.35,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.35,4.50,7.45,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.05,1.55,4.30,7.40,10.40
లక్ష్మీకళ - మూసాపేట్ 11.40,6.30,9.40
ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10,1.55,7.40,10.35
ఇంద్ర/నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.15
షా షహెన్‌షా - చింతల్ 2.45,9.45
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,7.15,10.15
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00am

GEETHA FILM DISTRIBUTORS

పాకిస్తాన్‌కు జిందాబాద్‌లు కొడితే


కాల్చి పాడేసే చట్టం తేవాలి

- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్
- కొత్తకోటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణ

కొత్తకోట, ఫిబ్రవరి 23 : పాకిస్తాన్‌కు జిందాబాద్‌లు కొట్టేవారిని నడిబజారులో కాల్చి పాడేసే చట్టం తీసుకరావాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. శుక్రవారం రాత్రి కొత్తకోటలోని జాతీయ రహదారి సమీపంలో హిందూవాహిని ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యూనిఫాం సివిల్ కోర్టు అమలైతే దేశం ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదుగుతుందన్నారు. యువత దేశ రక్షణకు కంకణబద్ధులై పనిచేస్తానని, అందుకు ప్రతీ ఒక్కరు సంకల్పం తీసుకోవాలని సూచించారు. మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేస్తామంటే అనుమతులు తీసుకోవాలని అంటున్నారు.. ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు హిందు జెండాలు పట్టుకుంటున్న నాయకులు గద్దెనెక్కాక సెక్యులర్ అంటున్నారని ఆలాంటి వారికి బుద్ధి చెప్పడానికి యువకులు సిద్ధంగా ఉండాలని కోరారు. బతికితే శివాజీలా.. చస్తే శివాజీ కొడుకు సంభాజీలా.. బతికితే చరిత్ర ఎప్పటికీ మర్చిపోదని వివరించారు. కార్యక్రమంలో జాతీయ ధర్మ జాగరణ ప్రముఖ్ అలె శ్యాంజీ, హిందూవాహిని రాష్ట్ర నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, మనోజ్‌చారి, మునిసిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంత మౌనికతో పాటు, హిందూవాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ సభలో మాట్లాడుతున్న రాజాసింగ్




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15 | మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,6.15

ప్రసాద్స్ - ఎన్‌టిఆర్ గార్డెన్స్ 9.10am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.00pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 7.45pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.25pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.25pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 1.30pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.50pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40pm
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40am
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30am
మంత్రామాల్ - అత్తాపూర్ 2.50pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.40am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.25pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25pm
ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.35pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.35pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
సినిమాస్ - బాలానగర్ 10.50pm
సినిమాస్ - చందానగర్ 10.50pm
లక్ష్మీనరసింహ - మియాపూర్ 5.00pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
విజయలక్ష్మి - ఎల్బీనగర్ 11.00,4.30
టివోలి - సికింద్రాబాద్ 11.00am
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30pm
మూవీటైమ్ - అమీర్‌పేట 10.00pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 6.30pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,4.30

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 11.30pm | వెంకటరమణ పద్మావతి 70ఎంఎం - కాచిగూడ 11.30 AM | నర్తకి 70 - అల్వాల్ 11.30,2.30,6.00,9.00
తారకరామ - ఐసిఐఎల్ 11.00,2.15,6.15,9.15 | సాయిపూజ 70ఎంఎం - సూరారం 11.00,2.00,6.00,9.00 | మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00 | లక్ష్మి 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00 | రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30
SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00 | వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00 | ఆరాధన - తార్నాక 11.00,2.00,9.00

SRI VIJAYA FILMS



సప్తగిరి 70 ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 6.00,9.00 | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 6.30,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 6.30,9.30 | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.30,2.30
తారకరామ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,6.00 | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30,9.30 | శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 6.15,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | స్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.00,6.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,11.55,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,7.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,7.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.40,7.20,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,8.00
PVR గలేరియా - పంజాగుట్ట 11.05,4.30,11.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 2.20,10.50
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00,8.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.45,8.00
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.25,7.20
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.35,7.30
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 4.40,10.40
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,1.45,7.50
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,4.30,10.50
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,7.30,10.30
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.10,2.10,7.50
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.10,2.10,7.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.40,7.50
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,7.45
మంత్రామాల్ - అత్తాపూర్ 2.10,7.45
సుధా - శాలిబండ 2.40,7.55
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.10,7.45
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 4.25,10.25
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.30,7.25
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.15,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45,7.15
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,7.15
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,7.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,4.25,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50,10.50
సినిమాస్ - బాలానగర్ 1.50,7.50
సినిమాస్ - చందానగర్ 1.50,7.50
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.45,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.50,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.30,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,7.30
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.00,2.30,8.00,10.45
స్కైమాల్ - సనత్‌నగర్ 1.15,7.15
టివోలి - సికింద్రాబాద్ 5.00,10.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50pm
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
షా షహెన్‌షా - చింతల్ 11.30,6.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,4.15,10.35



లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am | లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.45pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.40pm | టివోలి - సికింద్రాబాద్ 4.40pm

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.50am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.00pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.50pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.25pm
PVR గలేరియా - పంజాగుట్ట 12.10pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 6.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 5.40pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 1.30pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 2.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.10pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.50pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.05pm
మంత్రామాల్ - అత్తాపూర్ 5.40pm
సుధా - శాలిబండ 2.25pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 3.10pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.55pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.45pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.20pm
సినిమాస్ - బాలానగర్ 8.15pm
సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

సత్యం - అమీర్‌పేట 1.35pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.20pm
INOX జివికెమాల్ - బంజారాహిల్స్ 1.10pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.45pm
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.35pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.20pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.50pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.35pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.35pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.20pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 3.50pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40pm
సినిమాస్ - బాలానగర్ 3.40pm
సినిమాస్ - చందానగర్ 3.40pm
మంత్రామాల్ - అత్తాపూర్ 4.05pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.15pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,7.25
రాధిక - కాప్రా 4.15pm
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.30pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.25,7.15
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20pm
లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.15,10.35
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
షా షహెన్‌షా - చింతల్ 6.15pm
జిపిఆర్ - కూకట్‌పల్లి 4.45pm

CONTACT NO: 6309706910



రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00am | తారకరామ - ఇసిఐఎల్ 6.00pm | శ్రీరమణ 70 - అంబర్‌పేట 11.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.25pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.10pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 5.20pm
PVR గలేరియా - పంజాగుట్ట 5.25pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.55pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.00pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.55pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.30pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 10.35pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.40pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.35pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.10pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.25pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.05pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.55am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.15pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00pm
సినిమాస్ - బాలానగర్ 1.00pm
సినిమాస్ - చందానగర్ 1.00pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15pm
మూవీటైమ్ - అమీర్‌పేట 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 11.45am
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm

PVR ఎస్2 సినిమాస్ - వరంగల్ | PVR వేణు మాల్ - నిజామాబాద్ | PVR జీవన్‌రెడ్డి మాల్ - ఆర్మూర్ | మురళీ సినిమాస్ - రాయచూర్



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.40,8.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
మూవీటైమ్ - అమీర్‌పేట 9.45pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.45pm
స్కైమాల్ - సనత్‌నగర్ 9.45pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00pm
కె.పి.సినిమాస్ - చందానగర్ 1.25pm

GLOBAL CINEMAS LLP



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00 | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,4.35,7.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,7.50,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 11.05,8.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.20,7.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,11.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.45,11.00
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 2.00pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.20,10.30
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 7.40pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.10,10.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00,10.30
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.20,7.50
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45,7.30
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 4.30pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.30pm
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,7.00
సుధా - శాలిబండ 4.25pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,10.40
సత్యం - అమీర్‌పేట 1.40,7.45,10.25
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.50,10.25
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35,7.35
సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25,10.20
ఏషియన్ రాధిక - కాప్రా 4.40,10.35
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.25
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,7.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 7.50pm
సినిమాస్ - బాలానగర్ 4.50pm
సినిమాస్ - చందానగర్ 4.50pm
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.40pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.40pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.15,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట 7.30pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 12.00,5.30
స్కైమాల్ - సనత్‌నగర్ 4.00pm
టివోలి - సికింద్రాబాద్ 7.40pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.30,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.15
షా షహెన్‌షా - చింతల్ 2.30,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,7.40

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30 | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30 | స్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.00,2.15,6.00,9.15
తారకరామ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00 | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15 | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15 | ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15 | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

వరంగల్ | కరీంనగర్ | నిజామాబాద్ | నల్గొండ | ఆదిలాబాద్ | మెదక్ | ఖమ్మం | మహబూబ్‌నగర్




తల్లుల ప్రసాదం కోసం ఎగబడుతున్న భక్తులు



తల్లుల దర్శనం కోసం క్యూలైన్లలో బారులుదీరిన భక్తులు



తిరుగు ప్రయాణం కోసం ఆర్టీసీ క్యూలైన్లలో జనం



తిరుగుపయనమైన భక్తులతో ఆర్టీసీ బస్టాండ్ క్యూలైన్లు, భక్తులను తరలించేందుకు సిద్ధంగా ఉన్న బస్సులు



మొక్కులు సమర్పించేందుకు వచ్చిన భక్తులతో కిక్కిరిసి పోయిన గద్దెల ప్రాంగణం

భక్త జన హోరు..





▸▸ వనదేవతల రాకతో పోటెత్తిన భక్తులు ▸▸ నిరంతరాయంగా దర్శనాలు ▸▸ మొక్కులు చెల్లించుకున్న సీఎం, గవర్నర్

మేడారం, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో మూడోరోజు శుక్రవారం కూడా భక్తులు జోరుగా మొక్కులు సమర్పించుకున్నారు. తల్లుల దర్శనాలు నిరంతరాయంగా కొనసాగుతుండగా తరలివస్తున్న భక్తులతో గద్దెల ప్రాంగణం పోటెత్తుతోంది. క్యూలైన్లన్నీ కిటకిటలాడుతున్నాయి. వీఐపీ ప్రవేశ ద్వారాల వద్ద కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వేచిచూస్తుండడంతో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి. గురువారం రాత్రి సమ్మక్క గద్దెపైకి చేరుకున్న తర్వాత భక్తులు మొక్కులు చెల్లించుకోవడం మరింత జోరందుకుంది.

ప్రముఖుల తాకిడి

జాతరలో శుక్రవారం వీఐపీల తాకిడి పెరిగింది. ప్రముఖులంతా ఈ రోజే రావడంతో అధికారులపై ఒత్తిడి కనిపించింది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్కను దర్శించుకొని మొక్కులను సమర్పించుకున్నారు. ఉదయం గవర్నర్‌తోపాటు కేంద్రమంత్రి ప్రత్యేక హెలికాప్టర్‌లో గద్దెల వద్దకు చేరుకున్నారు. ఎత్తుబంగారాన్ని తల్లులకు సమర్పించారు. పసుపు, కుంకుమ, గాజులు చీరెలను సమర్పించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్ఎస్‌వీ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ సీఎం శాంతికుమారి తదితరులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అంతకుముందు మంత్రి సీతక్క, సీఎంకు స్వాగతం పలకగా అధికారులు ఆలయ మర్యాదలతో గద్దెల వద్దకు తోడ్కొని వెళ్లారు. అలాగే రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు తల్లులను దర్శించుకున్న వారిలో ఉన్నారు.



నేడు వన ప్రవేశం.. ముగియనున్న జాతర

గద్దెలపై కొలువుదీరి భక్తులకు ఆశీస్సులం దిస్తున్న వనదేవతలు శనివారం వనప్రవేశం చేయనున్నారు. దీంతో నాలుగు రోజుల పాటు వైభవంగా జరిగిన సమ్మక్క, సారలమ్మ మహాజాతరకు తెరపడనుంది. శనివారం సాయంత్రం సుమారు 5 గంటలకు ప్రధాన పూజారి కొక్కెర క్రిష్ణయ్యతో పాటు మిగతా పూజారులు సమ్మక్క గద్దె వద్దకు చేరుకొని చివరి పూజలు చేసి.. తల్లి రూపాన్ని తీసుకొని చిలకలగుట్టపైకి తీసుకువెళ్లి నిజస్థానంలో ఉంచి వెనుదిరుగుతారు.

ముఖ్యమంత్రి పర్యటనలో అధికారిక ఏర్పాట్లపై ప్రశంస

▸▸ సీఎం ఎక్కడ పర్యటించినా ఇదేవిధంగా ఏర్పాటు చేయాలి

▸▸ ఏర్పాట్ల ప్రణాళికను సీఎంవోకు పంపాలని ఆదేశం

కోస్గిరూరల్, ఫిబ్రవరి 23 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల పర్యటనలో అధికారిక ఏర్పాట్లను ప్రశంసించారు. శుక్రవారం సీఎం కార్యాలయం నుంచి నారాయణపేట కలెక్టర్ కోయ హర్ష, కోస్గి తహసీల్దార్ శ్రీనివాస్, సర్వేయర్ మల్లేష్‌తో పాటు, ఇతర అధికారులను అభినందించారు. సీఎం పర్యటన అధికారిక ఏర్పాట్లు, కళాశాల మైదానంలో స్టాల్స్ అద్భుతంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ముఖ్యమంత్రి అధికారిక పర్యటన ఉంటే ఇదే తరహాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన ప్రణాళికను సీఎంవో కార్యాలయానికి పంపాలని ఆదేశించినట్లు సమాచారం.

బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన యువకుల అరెస్టు

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 23 : బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఇద్దరు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం తెలిపారు. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలిక కట్టెల కోసం గ్రామ శివారు ప్రాంతానికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు నాగిళ్ల పవన్ అలియాస్ వెంకటస్వామి, నాగిళ్ల శంకర్‌లు బాలికపై అఘాయిత్యానికి పాల్పడేందుకు ప్రయత్నించారు. బాలిక అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చేసరికి పారిపోయారు. ఘటనపై నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

నీటి కుంటలో పడి మతిస్థిమితం లేని బాలుడి మృతి

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 23 : నీటి కుంటలో పడి మతిస్థిమితం లేని బాలుడు మృతిచెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని బొందలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గజ్జెల పద్మమ్మ, నరేందర్‌గౌడ్ దంపతుల కుమారుడు ప్రవీణ్(12)కు మతిస్థిమితం లేదు. శుక్రవారం ప్రవీణ్ ఆడుకుంటూ వెళ్లి నీటిగుంతలో పడి మృతి చెందాడు. బాలుడికి మతిస్థిమితం లేకపోవడంతో గ్రామంలో తిరుగుతూ ఉండేవాడని తల్లిదండ్రులు తెలిపారు. ఘటనపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.

బస్సులో బంగారు ఆభరణం చోరీ

నవాబ్‌పేట, ఫిబ్రవరి 23 : ఆర్టీసీ బస్సులో వెళ్తున్న ఓ మహిళ హ్యాండ్‌బ్యాగులో నుంచి బంగారు ఆభరణం(నాను) చోరీకి గురైంది. ఎస్సై అభిషేక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కావేరమ్మపేటకు చెందిన చిన్న రాములమ్మ ఈనెల 21వ తేదీన నవాబ్‌పేట మండలంలోని గురుకుంట గ్రామంలోని బంధువుల ఇంట్లో నిర్వహించిన విందుకు వెళ్లింది. ఆదేరోజు తిరిగి నవాబ్‌పేటకు వచ్చింది. కావేరమ్మపేటకు వెళ్లేందుకు గాను నవాబ్‌పేటలో ఆర్టీసీ బస్సు ఎక్కింది. మార్గమధ్యలో బ్యాగును సరిచూడగా నాను(రెండు తులాలు) కన్పించలేదు. గుర్తుతెలియని వ్యక్తులు బస్సులో బంగారు ఆభరణాన్ని చోరీ చేసినట్లు గుర్తించిన బాధితురాలు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కేంద్రం పరిశీలన

▸▸ అధికారులతో కలిసి పీయూ భవనాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

పాలమూరు యూనివర్సిటీ, ఫిబ్రవరి 23 : పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఎన్నికలు నిర్వహించిన వెంటనే కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ప్రభుత్వ కార్యాలయ భవనంలోనే నిర్వహించాలనే నిబంధన ఉన్న నేపథ్యంలో శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అధికారులతో కలిసి పీయూలోని లైబ్రరీ, ఫార్మసీ కళాశాల, పరీక్షల నిర్వహణ భవనాలను పరిశీలించారు. ఇటీవల జరిగిన మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ఫలితాల కౌంటింగ్‌ను పీయూ పరీక్షల నిర్వహణ భవనంలో నిర్వహించారు.



పీయూలో పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

అయితే ఈసారి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ ఎన్నికల కౌంటింగ్‌ను పీయూలోనే నిర్వహించాలనే ఉద్దేశంతో పరీక్షల నిర్వహణ భవనంతో పాటు పీయూలోని లైబ్రరీ, ఫార్మసీ భవనాలను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ దేవేందర్, రూరల్ డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎంఆర్‌ఐ నర్సింగ్ తదితరులున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

▸▸ వనపర్తి జిల్లాలో ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొని ఇద్దరికి..

▸▸ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆటో ఢీకొని మోటారు సైకిలిస్టుకు..

వనపర్తి రూరల్, ఫిబ్రవరి 23 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దగూడెం గ్రామ శివారులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దగూడెం గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ రవి గ్రామం నుంచి తన టూవీలర్ వాహనంపై వ్యవసాయ పొలానికి వెళ్తున్నాడు. కడుకుంట్ల గ్రామానికి చెందిన బోయ నరేష్ వనపర్తి నుంచి గ్రామానికి వస్తూ పెద్దగూడెం శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ఎదురుగా వస్తున్న రవి బైక్‌ను ఢీకొన్నాడు. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన ఇద్దరినీ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు గ్రామస్థులు వివరించారు. ఈ విషయమై రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డిని వివరణ కోరగా ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై..

వెల్దండ : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్ర సమీపంలో హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కల్వకుర్తి నుంచి వెల్దండకు పాల ప్యాకెట్లతో వెళ్తున్న ఆటో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు బైక్‌పై వెళుతున్న గోపీనాథ్ అనే వ్యక్తిని ఢీకొట్టింది. ప్రమాదంలో గోపీనాథ్ తీవ్రంగా, ఆటో డ్రైవర్ బాలకృష్ణ స్వల్పంగా గాయపడ్డారు. ఇద్దరినీ స్థానికంగా ఉన్న యెన్నం ఆస్పత్రికి తరలించారు.

ఆటో బోల్తా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

కృష్ణ : ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామ శివారులోని 167వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుసుమర్తి గ్రామానికి చెందిన బసవలింగ తన ఆటోలో ప్రయాణికులను చెక్‌పోస్టు వద్ద వదిలి తిరిగి వస్తున్నాడు. చెక్‌పోస్టు-టై రోడ్డు మధ్యన ఇండియన్ పెట్రోల్‌బంకు వద్ద ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో బసవలింగకు తీవ్ర గాయాలు కాగా వెంటనే మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులు ఉన్న సమయంలో ఆటో బోల్తా పడి ఉంటే ప్రాణనష్టం జరిగేదని ప్రత్యక్ష సాక్షులు, కుటుంబీకులు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రవి



రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన నరేష్

సైన్స్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించాలి

▸▸ సీఎంవో బైకాని బాలుయాదవ్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 23 : విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, సైన్స్‌పై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించాలని సీఎంవో బైకని బాలుయాదవ్, ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ, డ్రీం ఫోర్స్ ఫౌండేషన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం సైన్స్ ల్యాబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టుకు 212 మంది విద్యార్థులు హాజరయ్యారు. టెస్టు అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి వారు హాజరై విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు టీఎస్‌శ్రీధర్, ల్యాబ్ అధ్యక్షుడు జనార్ధన్, చంద్రకళ, నర్సప్ప, జనార్ధన్‌రెడ్డి, దివాకర్, రాజు వెంకటేశ్వరి, తదితరులున్నారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సీఎంవో, ఏఎంవో

పబ్లిక్ పాఠశాలల్లో ప్రవేశాలకు

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రాజీవ్‌చౌరస్తా/మహబూబ్‌నగర్ (కలెక్టరేట్), ఫిబ్రవరి 23 : హైదరాబాద్‌లోని రామంతాపూర్, బేగంపేట్ పబ్లిక్ పాఠశాలల్లో ప్రవేశాలకు షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ వనపర్తి జిల్లా అధికారిని నుశిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. చిన్నారులు 01.06.2017 నుంచి 31.02.2018 లోపు జన్మించి ఉండాలన్నారు. పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని తహసీల్దార్, మునిసిపల్ కార్యాలయం, మీ సేవ ద్వారా పొంది ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణాల్లో అయితే రూ.రెండు లక్షలలోపు, గ్రామాల్లో అయితే రూ.లక్షా 50వేల లోపు ఉండాలని సూచించారు. దరఖాస్తు ఫారానికి మీ సేవ ద్వారా పొందిన కుల, ఆదాయ, స్థానిక ధ్రువీకరణ పత్రాలతో పాటు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్‌లను జత చేయాలన్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 24 నుంచి మార్చి 12వ తేదీలోపు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడీవోసీలోని రూమ్ నెంబర్ 114లో తమ కార్యాలయంలో, అదేవిధంగా, మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. లక్కీడిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

ఉపాధ్యాయులపై కోతుల దాడి

▸▸ ఇద్దరికీ స్వల్ప గాయాలు

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 23 : బైక్‌పై విధులకు వెళ్తున్న ఉపాధ్యాయులపై కోతుల గుంపు దాడి చేసింది. దాడిలో ఉపాధ్యాయులిద్దరూ గాయపడిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అమ్రాబాద్ మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ వంగూరు మండలం ఉల్పర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. పదర మండల కేంద్రానికి చెందిన ఆంజనేయులు వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. వీరిద్దరూ ప్రతీరోజు ఒకే బైక్‌పై విధులకు బయలుదేరుతారు. ఎప్పటిలాగానే శుక్రవారం బైక్‌పై వెళ్తున్న వీరిద్దరూ అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలోని ఫారెస్టు నర్సరీ వద్దకు రాగానే ఒక్కసారిగా కోతులగుంపు బైక్‌పైకి దూసుకొచ్చాయి. దీంతో బైకును అదుపు చేసే క్రమంలో ఇద్దరూ కింద పడ్డారు. బైకు నడుపుతున్న వెంకటేష్‌కు స్వల్ప గాయాలు కాగా, ఆంజనేయులు తలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది అచ్చంపేట సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

గద్వాలలో కిరాణ దుకాణాల్లో చోరీలు

▸▸ మరికొన్ని షాపుల్లో చోరీకి యత్నం

గద్వాల క్రైం, ఫిబ్రవరి 23 : జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మొన్నటి వరకు తాళం వేసిన ఇళ్లను చోరీ చేసిన ఘటనలు మరువక ముందే గురువారం అర్ధరాత్రి ఏకంగా కొన్ని కిరాణా దుకాణాల్లో చోరీలు చేయడంతో పాటు, మరికొన్ని దుకాణాల్లో చోరీకి యత్నాలు జరిగాయి. ఇందుకు సంబంధించి పట్టణ ఎస్సై శ్రీనివాస్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణంలోని నల్లకుంటలో ఉన్న సింధు కిరాణ దుకాణంలో రూ.రెండు లక్షల నగదుతో పాటు, రెండవ రైల్వే గేట్ సమీపంలో ఉన్న నరసింహ్మా, సరస్వతి కిరాణా దుకాణాలు, నల్లకుంటలోని పాల కేంద్రంలో చోరీ జరిగిందన్నారు. చోరీల్లో మొత్తం రూ.2.25 లక్షలు అపహరణకు గురైనట్లు బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అలాగే, రెండవ రైల్వేగేట్ సమీపంలో ఉన్న దుర్గ మినీ సూపర్ మార్కెట్‌తో పాటు, మరికొన్ని దుకాణాల్లో చోరీకి యత్నాలు జరిగినట్లు బాధితులు 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు.

పోలీసు జాగిలానికి బంగారు మెడల్

▸▸ పాసింగ్ ఔట్‌పరేడ్‌లో ఉత్తమ ప్రదర్శనను కనబర్చిన రుద్ర

నారాయణపేట, ఫిబ్రవరి 23 : హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన పోలీస్ జాగిలాల పాసింగ్ ఔట్‌పరేడ్‌లో నారాయణపేట జిల్లాకు చెందిన పోలీసు జాగిలం రుద్ర బంగారు మెడల్ సాధించింది. రుద్ర ఐబీటీ మొయినాబాద్ సీటీసీ శిక్షణ కేంద్రంలో ఎనిమిది నెలల పాటు పోలీస్ జాగిలాల ట్రాకింగ్ శిక్షణ పొందింది. ట్రైనర్లు కానిస్టేబుల్స్ రవి, నరేందర్‌ల శిక్షణలో రుద్ర శిక్షణ పొంది హత్య కేసుల్లో నేరస్తులను పట్టుకోవడంలో, దొంగతనాల కేసుల్లో క్లూస్ టీంతో పాటు నేరస్తులను గుర్తించేందుకు సహాయ పడుతుంది. శుక్రవారం రుద్ర ఉత్తమ ప్రదర్శనకు గాను డీజీపీ రవిగుప్తా చేతులమీదుగా మొదటి బహుమతి బంగారు మెడల్ సాధించింది. ఈ సందర్భంగా డీజీపీ శిక్షకులను అభినందించారు.



పోలీస్ జాగిలం రుద్ర, శిక్షకులు

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు

- విద్యుత్ శాఖ ఎస్ఈ పి.వెంకట రమేష్

పాలమూరు, ఫిబ్రవరి 23 : జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంలో, అంతరాయం లేకుండా విద్యుత్‌ను అందజేయటంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని ఎస్.ఈ. పి.వెంకట రమేష్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఎస్.ఈ.లతో వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సూచనలు చేశారు. అందులో భాగంగానే జిల్లాలోని డివిజన్, సర్కిల్ పరిధిలోని సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎక్కడా అంతరాయం లేకుండా, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా విద్యుత్ కోతలు విధించటం లేదు, అటంకం ఏర్పడితే తక్షణమే పునరుద్ధరించాలన్నారు. వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గృహజ్యోతి పథకానికి సంబంధించి అన్ని వివరాలు పొందుపరచాలన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా 08542-272714, 9440768928లో సంప్రదించాలన్నారు. సమావేశంలో డీఈటీ డి.చంద్రమౌళి, డీ.ఈ. వెంకటశివరామ, ఏడీలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

● సీఎస్, డీవోలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి ● డీఐఈవో శ్రీధర్‌సుమాన్



మాట్లాడుతున్న డీఐఈవో శ్రీధర్ సుమన్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 23 : ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఐఈవో శ్రీధర్ సుమన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంటల్ అధికారులకు, కస్టోడియన్స్‌కు నిర్వహించిన సమావేశంలో ఆయన పరీక్ష నిర్వహణ, ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు జరిగే పరీక్షలు ఇంటర్ బోర్డు నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి ఏడాది విద్యార్థులు 10,976 మంది కాగా, రెండవ ఏడాది విద్యార్థులు 10,954 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మొత్తం 21,930 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రల వద్ద అన్ని వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వ కుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవీందర్, సీఎస్, డీవోలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలోనే మన్యంకొండ అభివృద్ధి

- మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి23 : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండపై లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం గత ప్రభుత్వం హయాంలోనే అధికంగా అభివృద్ధి చేశామని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మన్యంకొండ బ్రహ్మోత్సవాల సందర్భంగా మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వర స్వామివారిని మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన హయాంలో మన్యంకొండ చెరువు అభివృద్ధి పనులు, రాయచూర్ రహదారి నుంచి దేవాలయం వరకు డబుల్‌లైన్ బీటీ రోడ్డు, బటర్‌ఫ్లై లైటింగ్‌ను వేయించానని, భక్తుల సౌకర్యం కోసం 18 గదులను, అన్నదాన సత్రం, బస్సుల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా నిర్మించిన బస్టాండ్, ఏర్పాట్లు చేశామని చేయించానని అన్నారు. మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ఆలయ ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ సుధాశ్రీరాఘవేందర్‌గౌడ్, జడ్పీటీసీ పుల్లూరు వెంకటేశ్వరమ్మ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనితపాండురంగారెడ్డి, మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమ్య, చంద్రకళ వెంకటస్వామి, శ్రీకాంత్, ఊషన్న, దేవాదాయశాఖ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరాజు, అడిషనల్ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, ఆలయ వంశపార ధర్మకర్త రామకృష్ణ, సూపరింటెండెంట్ నిత్యానందం, అర్చకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను గుర్తించి పరిష్కరించాలి



న్యాయవాదులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి బి.పాపిరెడ్డి

మహబూబ్‌నగర్ లీగల్, ఫిబ్రవరి 23 : కోర్టులో పెండింగ్‌లోని కేసుల్లో అధికమొత్తం వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు ప్రధాన అధికారి బి.పాపిరెడ్డి న్యాయవాదులకు సూచించారు. శుక్రవారం 23-02-2024 యంఏసీటీ కేసులను ఇన్సూరెన్స్ కంపెనీ, స్టాండింగ్ కౌన్సిల్, పిటిషనర్ అడ్వకేట్స్‌తో సమీక్షించారు. కోర్టులోని పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి అధికమొత్తంలో పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. బాధితులను తప్పనిసరిగా వచ్చే నెల 9న జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌లో హాజరు పరిచేలా ఆదేశాలు జారీ చేశారు. కేసుల పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ డాక్టర్లను డిప్యూట్ చేసినట్లు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి తగిన సలహాలు, సూచనలు చేశారు. సమీక్షలో ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి యం.సంధ్యారాణి, ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్స్, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సిల్స్, పిటిషనర్స్ కౌన్సిల్స్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



వెబెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ (కలెక్టరేట్), ఫిబ్రవరి 23 : ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలని కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారీగా ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి, మీసేవ పెండింగ్ దరఖాస్తులు, ఇసుక పెనాల్టీలు, లే అవుట్‌లు, షాదీముబారక్, కల్యాణ లక్ష్మి దరఖాస్తులపై మండలాల వారీగా సమీక్షించారు. పెండింగ్ దరఖాసుల పరిష్కారాలను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద ఆడ బిడ్డల పెళ్లిళ్లకు స్థానిక శాసనసభ్యులతో చర్చించి పంపిణీ చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణ చేస్తూ స్వాధీనం చేసుకున్న ఇసుకను గ్రామాల్లో సి.సి. రోడ్లు, ప్రభుత్వ పనులకు వినియోగించుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలో చేరిక మార్పులు, చేర్పులకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదు

● సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 : కేసీఆర్ పదేళ్ల పాలనలో జిల్లాలో ఎకరా పొలానికి నీరివ్వలేదని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లావంశీచంద్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టులపై కనీస అవగాహన లేకుండా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. శుక్రవారం రాత్రి టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో రిటైర్డ్ ఉద్యోగులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎక్సైజ్, ఉపాధ్యాయ, రెవెన్యూ శాఖలకు చెందిన మాజీ ఉద్యోగులు కాంగ్రెస్‌లో చేరగా చల్లావంశీచంద్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేఎల్ఐలో కేసీఆర్ బీహెచ్ఈఎల్ మోటార్లు ఏర్పాటు చేశారని గతంలో తప్పుడు ప్రకటనలు ఇచ్చారని, వైఎస్ సీఎంగా ఉన్న సమయంలో బీహెచ్ఈఎల్ కాంట్రాక్ట్‌తో మోటార్లను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో రిటైర్డ్ ఉద్యోగులంతా కాంగ్రెస్‌కు అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, టీజేఏసీ మాజీచైర్మన్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



గుట్టపై ఆలయం వద్ద భక్తులు



మన్యంకొండకు స్వామి దర్శనానికి ట్రాక్టర్‌లో వస్తున్న భక్తులు



నడుచుకుంటూ మన్యంకొండకు వస్తున్న భక్తులు

హనుమత్ వాహన సేవలో లక్ష్మీవేంకటేశుడు

- నేడు రథోత్సవం, గరుడవాహన సేవ

- తరలివస్తున్న భక్తులు

- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 23 : మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆలయంలో శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామిని ఆలయ ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అర్చకులు, స్వామివారిని అలంకరించి అభిషేకాలు చేశారు. స్వామివారికి హనుమత్ వాహన సేవ నిర్వహించారు. అనంతరం పల్లకిలో గ్రామోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరాజు, అడిషనల్ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, ఆలయ వంశపార ధర్మకర్త రామకృష్ణ, సూపరింటెండెంట్ నిత్యానందం, అర్చకులు పాల్గొన్నారు.

● తెలంగాణ తిరుపతి మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఆలయ గోపురాల చుట్టూ, ప్రధాన ఆర్చీ వద్ద భక్తులకు కనువిందు కలిగేలా రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.



రథోత్సవానికి సిద్ధం కానున్న తేరు

● నేడు రథోత్సవం : మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం అర్ధరాత్రి రథోత్సవ (తేరు) కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించి, స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. భక్తులతో పాటు తేరు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి భారీగా పోలీసు, ఫైర్ విభాగం, విద్యుత్ శాఖ, ఇతర శాఖలవారు, స్వచ్ఛంద సంస్థలు వలంటీర్లు అధికసంఖ్యలో పాల్గొననున్నారు. శనివారం అర్ధరాత్రి జరగనున్న రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఎద్దులబండ్లు, ట్రాక్టర్ల మీద, కాలి నడకన తరలివస్తున్నారు. జాతరలో వివిధ రకాల వ్యాపారాల నిమిత్తం దుకాణాలు వెలిశాయి.

జాతరకు ప్రత్యేక బస్సులు

పాలమూరు : మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి జాతర నేపథ్యంలో 24, 25వ తేదీలలో మహబూబ్‌నగర్ డిపోనుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మన్యంకొండ కింది నుంచి పై వరకు మినీ పల్లెవెలుగు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేశామని, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని భక్తులను కోరారు.

రెడ్డిసేవా సమితికి చిన్నారెడ్డి సేవలు అమూల్యం



వేపూరి చిన్నారెడ్డి విగ్రహావిష్కరణ లో పాల్గొన్న మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎంపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సంఘం సభ్యులు

మహబూబ్‌నగర్ (క్లాక్‌టవర్), ఫిబ్రవరి 23 : పాలమూరు రెడ్డి సేవా సమితికి దివంగత వేపూరు చిన్నారెడ్డి చేసిన సేవలు వెలకట్టలేమని మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాజాబహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణంలో సేవా సమితి గౌరవాధ్యక్షుడు పూర్వపు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దివంగత వేపూరు చిన్నారెడ్డి విగ్రహాన్ని ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. సేవా సమితి అభ్యున్నతికి చిన్నారెడ్డి చేసిన సేవలు అమూల్యమైనవన్నారు. సినీ నిర్మాత బసిరెడ్డి, మాజీ టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ప్రచార కార్యదర్శి నల్లమద్ది సురేందర్‌రెడ్డి, పోతుల రాఘవరెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, చిన్నారెడ్డి కుటుంబ సభ్యులు, ఉమ్మడి పాలమూరు జిల్లా రెడ్డి సేవా సమితి ప్రతినిధులు పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు.

మీ తెలివి తక్కువతనంతోనే పాలమూరు డిజైన్ మార్పు

- బీఆర్ఎస్ నాయకులపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ ఫైర్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 : బీఆర్ఎస్ నాయకులు తెలివితక్కువతనంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టను ధనార్జన కోసం రీడిజైన్ చేశారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జూరాల బ్యాక్‌వాటర్ నుంచి 69 జీఓ ద్వారా పాలమూరు-రంగారెడ్డికి డిజైన్ చేస్తే బీఆర్ఎస్ వచ్చిన తరువాత ఉల్టాగా శ్రీశైలం నుంచి నీటిని తీసుకొచ్చేందుకు డిజైన్ చేశారని విమర్శించారు. శుక్రవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము చేసిందే కరెక్ట్ అని, కాంగ్రెస్ చేస్తున్నది తప్పని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్‌పై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. పాలమూరులో ఎలాంటి సమస్యలు లేవని, ఉన్న సమస్యల్లా మీరేనని అందుకే అసెంబ్లీ ఎన్నికలో ప్రజలంతా ఏకమై మిమ్మల్ని ఓడించి ఆ సమస్యను పరిష్కరించుకున్నారని పేర్కొన్నారు. మీ హయాంలో సృష్టించిన చాలా సమస్యలనే పరిష్కరించే పనిలో కాంగ్రెస్ పడిందని, కొత్తగా ఎలాంటి సమస్యలు లేవని, అనవసరంగా ప్రశాంతంగా ఉన్న పాలమూరులో సమస్యలు సృష్టించవద్దని సూచించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి మాట్లాడుతూ కొందరు పార్టీతో సంబంధం లేని నాయకులు మీడియా ముందుకు వచ్చి ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి ఎవరికీ న్యాయం చేయడం లేదని మాట్లాడటం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు సీజే బెనహర్, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పీయూలో లా, ఇంజనీరింగ్ కోర్సుల ఏర్పాటుకు కృషి చేస్తాం

పాలమూరు యూనివర్సిటీ : పాలమూరు యూనివర్సిటీలో లా, ఇంజనీరింగ్ కోర్సులను వచ్చే విద్యాసంవత్సరం నుంచే ప్రరంభించేలా కృషి చేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం పీయూలో లా, ఇంజనీరింగ్ కళాశాల, కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని పీయూ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. పీయూ అభివృద్ధి, కొత్తగా లా, ఇంజనీరింగ్ కళాశాలను విషయాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల దృష్టికి తీసుకుపో తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి పలు సంఘాల నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, పీయూ జేఏసీ, పీడీఎస్‌యూ, ఎస్ఎస్‌యూ, బీఆర్ఎస్‌వీ, ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

అధిక యూరియాతో పంటకు నష్టం

- జిల్లా వ్యవసాయాధికారి బి.వెంకటేష్



మూసాపేటలో వరి పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలను ఇస్తున్న డీఏవో వెంకటేష్

పాలమూరు/ భూత్పూర్, (మూసాపేట్), ఫిబ్రవరి 23 : యాసంగిలో రైతులు అధికంగా యూరియా వాడకంతో పంటకు తీరని నష్టం కలుగుతోందని జిల్లా వ్యవసాయాధికారి బి.వెంకటేష్ అన్నారు. రైతులు వ్యవసాయ పంట పొలాల్లో మోతాదుకు మించి రసాయన ఎరువులను వాడొద్దని సూచించారు. శుక్రవారం మూసాపేట మండం కొమిరెడ్డిపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పొలాలను ఆయన పరిశీలించారు. యూరియాను అధికంగా వాడటంతో గాలి, నీరు కలుషితమవుతాయని ఆయన వివరించారు. చీడపీడలు ఎక్కువగా పంటపొలాలను ఆశించి, తెగులు, దోమపోటుకు గురవు తాయన్నారు. పూత ఆలస్యమై పంటకాలం పెరుగి తాలు గింజలు ఏర్పడటం, పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎరువుల సిఫారస్సు ప్రకారం వ్యవసాయాధికారులు సూచించిన దాని ప్రకారం వాడటంతో అధిక దిగుబడి, తెగులు సోకవని తెలిపారు. ఈయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, ఏఈవో శివ, రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా నాన్య నాయక్



బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ నాన్య నాయక్

నవాబ్‌పేట, ఫిబ్రవరి 23 : మండల నూతన తహసీల్దార్‌గా నాన్య నాయక్ శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల సమస్యల పరి ష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలి పారు. మండలంలోని వివిధ గ్రామాలలో భూ సమస్యలు ఉన్నట్లు తాను గుర్తించి నట్లు తెలిపారు. ప్రజల సమస్యలు ఏమైనా ఉంటూ తనను నేరుగా కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

మునిరంగస్వామి జాతర వేలం నేడు

భూత్పూర్, ఫిబ్రవరి 23 : మునిసిపాలిటీ పరిధిలోని 44వ జాతీయ రహదారి పక్కన కొలువై ఉన్న మునిరంగస్వామి దేవాలయ జాతర ఈ నెల 29వ తేదీ నుంచి ప్రారంభం కానున్నది. ఈ జాతర ఉత్సవాలకు సంబంధించి టెండర్లను నేడు ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లుగా ఆలయ, మునిసి పల్ చైర్మన్ బస్వరాజుగౌడ్ అన్నారు. శుక్రవారం మునిరంగస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మునిసిపల్ చైర్మన్ మాట్లాడారు. జాతరలో టెంకాయలు, లడ్డు, ప్రసాదాలు, ఇతర జైబజార్ వంటి వాటికి టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు టెండర్లల్లో పాల్గొనే వారు టెంకాయలకు రూ.10 వేలు, ఇతర టెండర్లకు రూ.2వేలు ధరావత్తు చెల్లించి, వేలం పాటలో పాల్గొనాలని చైర్మన్‌పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకుడు బోరింగ్ నర్సిములు, నాయకులు యాదయ్య, రాములు, శ్రీశైలం, రమేష్, చెన్నయ్య పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యే మృతి బాధాకరం

● నివాళ్లు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు

భూత్పూర్, ఫిబ్రవరి 23 : రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత శుక్రవారం హైదరాబాద్‌లోని పటాన్‌చెరువు అవుటర్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో మృతి చెందింది. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూత్పూర్ చౌరస్తాలో లాస్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే లాస్య మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటుగా మిగిల్చిందని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. రాష్ట్రంలో యువ ఎమ్మెల్యేల్లో మొదటి స్థానంలో లాస్య ఉన్నారని, ఆమె మృతి యావత్ రాష్ట్రంలో విషాదాన్ని మిగిల్చిందని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, మురళీధర్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సురేష్ కుమార్‌గౌడ్, సాదిక్, బోరింగ్ నర్సిములు, బ్రహ్మయ్యచారి, యాదయ్య, రాకేష్‌కుమార్‌గౌడ్, పరశురాం, కృష్ణయ్యగౌడ్, పేయింటర్ శ్రీను, రాములు, మూర్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

గండీడ్, ఫిబ్రవరి 23 : కలాం డ్రీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శుక్రవారం సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా కె.యాదగిరి 6వ తరగతి గండీడ్ మండలంలోని వెన్నాచేడ్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి, 7వ తరగతి ఇంగ్లిష్ మీడియంకు చెందిన ప్రవీణ్ కుమార్‌కు మొదటి బహుమతి, 8వ తరగతి ఇంగ్లీష్ మీడియంకు చెందిన హర్షవర్ధన్ ద్వితీయ బహుమతి పొందారు. జిల్లా స్థాయిలో మూడు బహుమతులు పొందడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో శంకరయ్యగౌడ్, టీచర్లు జనార్ధన్, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

కాకర్లపాడ్ విద్యార్థుల ప్రతిభ

నవాబ్‌పేట : డ్రీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన టాలెంటెడ్ టెస్టులో మండలంలోని కాకర్లపాడ్ విద్యార్థులు మొదటి, ద్వితీయ బహుమతులు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6, 7, 8, 9 తరగతుల విద్యార్థుల ట్యాలెంట్ టెస్టు నిర్వహించగా కాకర్లపాడ్ పాఠశాల చెందిన బాలేశ్వరి, మాధురి, జగదీశ్వర చారీలకు ఈ బహుమతులు వచ్చినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఏఎంవో శ్రీనివాస్, సీఎంఓ బాలు యాదవ్ బహుమతులు అందజేశారు.

సేవా భాగ్యంతో జీవితం చరితం



కోయ తోటయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న శివకుమార్

జడ్చర్ల, ఫిబ్రవరి 23 : సేవా భాగ్యంతో తన జీవితాన్ని కోయ తోటయ్య చరితం చేసుకున్నాడని తెలంగాణ రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ అన్నారు. విశ్రాంత ఉద్యోగి కోయ తోటయ్య ఇటీవల పరమపదించడంతో శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని అనురాగిణి ఆశ్రమంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విధుల్లో నిరంతరం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేసారని, విశ్రాంత ఉద్యోగిగా కొనసాగించారంటూ తోటయ్య జీవిత విశేషాలను వివరించారు. కోయ తోటయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంచన గుండేరావు, మంచనవిఠలయ్య, మహేశ్వర్, బుచ్చిలింగం, నేముల కృష్ణయ్య, సత్యనారాయణరెడ్డి, తోటయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు అందజేత

రాజాపూర్, ఫిబ్రవరి 23 : మండలంలోని రంగారెడ్డిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి ఎస్.నారాయణ శుక్రవారం తన పుట్టిన రోజు సందర్భంగా రూ. 20వేల విలువ చేసే కుర్చీలు, టేబుల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, విద్యార్థులు పాలొన్నారు.

ఎంపీడీవోకు ఘన సన్మానం

కోయిలకొండ, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బదిలీపై వెళ్లిన ఎంపీడీవో జయరాంను ఎంపీపీ శశికళ, కార్యాలయ సిబ్బందితో పాటు మండల మాజీ సర్పచులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీడీవో మూడేళ్లు విధులు నిర్వహించారని, ఎంతో సౌమ్యంగా మెలిగేవారని అన్నారు. ఆఫీసుకు ప్రతీ రోజు ఉదయం 9 గంటలకే వచ్చేవారని, ఒక్క రోజుకూడా విధులకు గౌర్హాజరుకాలేదని కొనియాడారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులను సన్మానించారు. జడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, తహసీల్దార్ కాశప్ప, సర్పంచు మొగులయ్య, భీంరెడ్డి, నర్సిములు, కరుణాకర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, ఎంపీటీసీ రోజా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి కృషి

● మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 : జర్నలిస్ట్ కాలనీలో నీటి సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జర్నలిస్టుల కోరిక మేరకు ఆయన ఎస్వీఎస్ వెనకాల నిర్మాణంలో ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అక్కడ నిర్మాణానికి నీటి సమస్య తీవ్రంగా ఉందని, బోరు వేయించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డితో చర్చించి ఆయన సహకారంతో నీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని ఆనంద్‌గౌడ్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. కౌన్సిలర్ గోవింద్ పాల్గొన్నారు.

రైతులపై కేంద్రం అణచివేతను మానుకోవాలి

- నల్లబ్యాడ్జీలతో సీపీఎం నిరసన

పాలమూరు, ఫిబ్రవరి 23 : రైతులపై కేంద్ర ప్రభుత్వం అణచివేతను మానుకోవాలని సీపీఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు ఎదుట సీపీయం ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. కేంద్రం తక్షణమే రైతుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులపై బాష్పవాయువు, టియర్‌గ్యాస్ వదలటం అమానుషమైందన్నారు. రోడ్లపైకి రైతులను రానివ్వకుండా ఇనుపముళ్లను బిగించి ఇబ్బందులకు గురి చేయటం సరికాదన్నారు. నిరసన, ధర్నాలు చేస్తున్న రైతులపై పోలీసుల ముసుగులో ఆర్ఎస్ఎస్, బీజేపీ కార్యకర్తలు దాడి చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు. కార్యక్రమంలో భరత్, వెంకటయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, వెంకట్రాములు, ఆశన్న, రాజు, మల్లేష్, దినేష్‌లు పాల్గొన్నారు.



రైతులపై కేంద్ర ప్రభుత్వ అణచివేతను నిరసిస్తూ సీపీఎం నిరసన